ప్రశాంతంగా జరుపుకోవాలి

మాట్లాడుతున్న డీసీపీ చంద్రమోహన్

మెహిదీపట్నం : ప్రజలు బోనాలను ప్రశాంతంగా జరుపుకోవాలని దక్షిణ, పశ్చిమ మండలం డీసీపీ చంద్రమోహన్ అన్నారు. గోల్కొండ మైత్రి, పీస్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డీసీపీ మాట్లాడుతూ.. మత సామరస్యానికి ప్రతీకగా గోల్కొండకు పేరు ఉందని, దీనిని కొనసాగించడానికి కృషి చేయాలన్నారు. మొహర్రం, బోనాలను కలిసిమెలిసి జరుపుకోవాలని సూచించారు. సమావేశంలో అదనపు డీసీపీ అష్పాక్ అహ్మద్, గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫయాజ్, మైత్రి, పీస్ కమిటీ అధ్యక్షుడు రాజువస్తాద్, నాయకులు జైనుల్లాబెదిన్ ఆబేద్, పరమానందం, దయానంద్, అక్బర్, షానవాజ్ పాల్గొన్నారు.

19న అరుణాచలానికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

గురుపౌర్ణమిని పురస్కరించుకుని 19న మెహిదీపట్నం ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో అరుణాచలానికి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు మెహిదీపట్నం డిపో మేనేజర్ బీబీకే మూర్తి తెలిపారు. శుక్రవారం సాయంత్రం మెహిదీపట్నం డిపో బస్సు శేరిలింగంపల్లి నుంచి బయలుదేరి ఎంజీబీఎస్ మీదుగా కాణిపాకం, వేళ్లూర్ నుంచి అరుణాచలానికి వెళ్తుందన్నారు. నగరానికి 22న ఉదయం 6 గంటలకు వస్తుందని, ఈ టూర్ ప్యాకేజీ వ్యక్తికి రూ.4,000 ఉంటుందని, వివరాలకు డిపో మేనేజర్‌ను నం.99592 26133లో సంప్రదించాలని తెలిపారు.

వైభవంగా రేణుక ఎల్లమ్మ కల్యాణం

అమ్మవారి కల్యాణంలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

చిక్కడపల్లి, జూలై 16: కవాడిగూడ డివిజన్ మారుతినగర్‌లో రేణుక ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారి కల్యాణం జరిగింది. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ హాజరయ్యారు. కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షుడు ముకేశ్‌రెడ్డి, పార్టీ డివిజన్ అధ్యక్షుడు వల్లాల శ్యామ్‌యాదవ్, మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, రాజేశ్, రాజు, దేవాలయం కమిటీ సభ్యులు పాల్గొన్నారు

సైఫాబాద్ సైన్స్ కళాశాలలో బోనాలు

సైఫాబాద్‌లోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ ఉస్మానియా యూనివర్సిటీలోని టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ కళాశాలలో బోనాలు నిర్వహించారు. ఉత్సవాల్లో కళాశాల ప్రొఫెసర్ జె. లక్ష్మణ్‌నాయక్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.నవనీత, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట రమణ, మీనాక్షి, అకాడమిక్ కో – ఆర్డినేటర్ ఎం. బాలకృష్ణ, అసిస్టెంట్ రిజిస్ట్రార్ కె. శ్రీనివాస్, జ్ఞానేశ్వర్, శంకరయ్య, శంకర్‌నాయక్, రాకేశ్, భూంరావ్, భీమయ్య, వెంకట్ నాగరాజు, కృష్ణ, ఫ్యాకల్టీ, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయం కోసం షెడ్‌ను విరాళంగా అందజేసిన బిల్డర్ సాగర్‌ను సన్మానించారు.

- కార్వాన్

చాదర్‌ఘాట్‌లోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారి కల్యాణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా కాచిగూడ కార్పొరేటర్ ఉమాయాదవ్ హాజరై, అమ్మవారికి పూజలు నిర్వహించారు. కార్పొరేటర్ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో రమేశ్‌యాదవ్, సురేందర్, నర్సింగ్‌శివాసు, రవియాదవ్ పాల్గొన్నారు.

- కాచిగూడ

వృత్తిదారుల సంఘం బోనాలు

గోల్కొండ జగదాంబిక మహంకాళి ఎల్లమ్మ ఆలయంలో జరుగుతున్న ఆషాఢ బోనాల్లో మంగళవారం పాతనగరం మాతేశ్వరి, ఉమ్మడి దేవాలయాల వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో బోనాలు, తొట్టెలు, అమ్మవారికి కల్లుసాక పోసి ఒడిబియ్యం, పట్టు వస్త్రాలు సమర్పించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మల్లేశ్, జ్ఞానేశ్వర్, మహేశ్, పాండు, లలిత పాల్గొన్నారు.

- మెహిదీపట్నం

సంస్కృతికి బోనాలు తలమానికం

తెలంగాణ సంస్కృతికి బోనాలు తలమానికమని గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. జీహెచ్ఎంసీ ఎంప్లాయీస్ ఆధ్వర్యంలో మంగళవారం గోల్నాక వార్డు కార్యాలయంలోని దుర్గామాత ఆలయంలో జీహెచ్ఎంసీ మహిళలు బోనాలు సమర్పించారు. కార్పొరేటర్ లావణ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆషాఢ బోనాలను భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారన్నారు. కార్యక్రమంలో ఏఎంహెచ్ఓ హేమలత, బాలకృష్ణ, తిరుపతినాయక్, ఎల్లేశ్, రాంబాబు, అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

- కాచిగూడ

విశ్వ బ్రాహ్మణులను ఆదుకోవాలి

ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న మనుమయ సంఘం ప్రతినిధులు

కాచిగూడ, జూలై 16 : విశ్వకర్మల్లో ఉన్న ఐదు కులాలు వృత్తులు ఆధారిత జీవనంలో ఉన్నారని, ప్రభుత్వం ఆదుకోవాలని గ్రేటర్ హైదరాబాద్ మనుమయ సంఘం అధ్యక్షుడు పోలోజు అశోక్‌చారి విజ్ఞప్తి చేశారు. 21న విశ్వబ్రాహ్మణ మనుమయ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద తలపెట్టిన మహాధర్నాకు సంఘీభావం తెలుపాలని మంగళవారం అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు సంఘం ప్రతినిధులు వినతి పత్రం సమర్పించారు. పోలోజు అశోక్‌చారి మాట్లాడుతూ.. కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్న పంచవృత్తులకు ప్రభుత్వం చేయూతనందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పి. అంజయ్యచారి, జి. వినోద్‌కుమార్‌చారి, శ్రీహరిచారి, సంజీవచారి, భాస్కరాచారి, వేణుగోపాల్, కృష్ణమాచారి, శ్రీరామ్‌చారి, ఉల్లంగుల కృష్ణ పాల్గొన్నారు.

అంబర్‌పేటకు చెందిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ ముకుంద్‌రెడ్డి తల్లి నీలమ్మ సంస్మరణ కార్యక్రమం సోమవారం అంబర్‌పేట ఎస్‌కేజీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ హాజరై నీలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు.

- గోల్నాక

జలమండలి విభాగంలోని చిన్న చిన్న కాంట్రాక్టర్లకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని, ఏఎంఎస్ టెండర్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ తెలంగాణ జలమండలి కాంట్రాక్టర్స్ అసోసియేషన్ జేఏసీ మీడియా ఇన్‌చార్జి పొల్కం శ్రీనివాస్ అధ్వర్యంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను జలమండలి కాంట్రాక్టర్స్ ప్రతినిధులు కలిసి సన్మానించారు. కార్యక్రమంలో శంకర్, ప్రవీణ్‌కుమార్, విక్రం పాల్గొన్నారు.

- అబిడ్స్

సన్మానం

మేరు కులస్తులకు ప్రాధాన్యత కల్పించాలని కోరుతూ తెలంగాణ మేరు కుల సంఘం యువజన ప్రధాన కార్యదర్శి పొల్కం వినయ్‌రాజ్ ఆధ్వర్యంలో ప్రతినిధులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రం అందజేసి, న్మానించారు. టైలరింగ్ చేసే వారికి కుట్టు మిషన్లు, రూ.20లు అందజేయాలని కోరారు. స్వాతంత్ర్య సమర యోధుడు పొల్కం శ్రీనివాస్‌కు చైర్మన్ పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆదిమూలం శంకర్, వెన్ను శివ్‌కుమార్ పాల్గొన్నారు.

- అబిడ్స్

'పాటే నా ప్రాణం'

రవీంద్రభారతి, జూలై16 : తెలంగాణ ప్రభుత్వం, భాషా సాంస్కృతిక శాఖ, మనీషా కల్చరల్ ఆర్గనైజేషన్ 30 ఏండ్ల మ్యూజికల్ వేడుకలు ' పాటే నా ప్రాణం ' సినీ సుస్వరాల కార్యక్రమం మంగళవారం రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో నిర్వహించారు. మ్యూజిక్ డైరెక్టర్, గాయకుడు మధుబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రచయిత, సినీ నటుడు తనికెళ్ల భరణి, మ్యూజిక్ డైరెక్టర్ సాలూరి కోటి విచ్చేసి మధుబాబును అభినందించారు. సభకు ముందు మధుబాబు బృందం ఆలపించిన సినీ సుస్వరాలు అందరినీ అలరించాయి.

ప్రజలు సహకరించాలి

ట్రాఫిక్ పోలీసులకు ప్రజలు సహకరించాలని కాచిగూడ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎ.శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం కాచిగూడలో లారీలు, కార్లు, ఆటోలపై స్పెషల్ డ్రవ్ నిర్వహించి, డ్రైవర్లకు అవగాహన కల్పించారు. నిబంధనలు పాటించని వాహనాలను సీజ్ చేశారు.

- కాచిగూడ

సందేశం ఇచ్చిన నీలం నాటకం

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నీలం థియేటర్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో ప్రముఖ నాటక రచయిత, దర్శకులు నీలం నరేశ్ పర్యవేక్షణలో సమాజంలో జరుగుతున్న పలు సంఘటనల ఆధారంగా నీలం నాటకం ప్రదర్శించి వక్తల ప్రశంసలు అందుకున్నారు.

- తెలుగు యూనివర్సిటీ

సింథవై ధుళిగల్ పుస్తకావిష్కరణ

రవీంద్రభారతి, జూలై16 : నమురాథా సింథై' తమిళ మ్యాగ్జైన్ (చెన్నై)26వ వార్షికోత్సవాలు రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించారు. డా.నటరాజన్ కే గణపతి 25 ఏండ్లుగా రచనలు చేస్తున్నట్లు తెలిపారు. నటరాజన్ కే గణపతి రచించిన సింథనై ధుళిగల్, థాట్ డ్రాప్స్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్టుకొట్టై ప్రభాకర్ విచ్చేసి సింథవై ధళిగల్ తమిళ కథల పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రచయిత డాక్టర్ నటరాజన్, కే గణపతిని పలువురు తమిళ రచయితలు, తమిళ ప్రజలు మెమొంటోతో సత్కరించారు.

నీటి సమస్యను వెంటనే పరిష్కరించండి

మహంకాళి అమ్మవారిగుడి పక్క బస్తీలో తాగు నీరు కలుషితమై వస్తున్నదని స్థానికులు కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి దృష్టికి తీసుకురావడంతో మంగళవారం వాటర్ వర్క్స్ డీజీఎం విష్ణువర్ధన్‌రావు, మేనేజర్ మాజిద్, వర్క్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, లైన్‌మెన్ ప్రేమ్‌యాదవ్‌లతో కలిసి కార్పొరేటర్ పర్యటించి, నీటిని పరిశీలించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. కలుషిత నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులకు చెప్పారు. బీఆర్ఎస్ నాయకులు మిర్యాల శ్రీనివాస్, గోవిందు అర్జున్, స్థానిక బస్తీ పెద్దలు తోపు పృథ్వీగౌడ్, బింది శ్రీనివాస్ గౌడ్, కిషన్‌గౌడ్ పాల్గొన్నారు.

- అంబర్‌పేట

చిక్కడపల్లి, జూలై16 : గాంధీనగర్ డివిజన్‌లోని పలు బస్తీలు, కాలనీల్లో నెల కొన్న తాగునీటి లోప్రెషర్ సమస్యను పరిష్కరించాలని కార్పొరేటర్ పావని జలమండలి అధికారులకు సూచించారు. ప్రజల ఫిర్యాదు మేరకు ఆమె మంగళవారం డివిజన్‌లోని గిరినగర్ బస్తీలో పర్యటించి నూతన పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని అన్నారు. బీజేపీ నాయకుడు ఎ.వినయ్‌కుమార్, జలమండలి గాంధీనగర్ మేనేజర్ కృష్ణమోహన్, వర్క్ ఇన్‌స్పెక్టర్ శంకర్, బస్తీలు వాసులు పాల్గొన్నారు.

పనులను పూర్తిచేయాలి

అభివృద్ధి పనులను అధికారులు త్వరగా పూర్తిచేయాలని ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్ మంగళవారం ఎంపీని కలిసి పనులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. దీనికి స్పందించిన ఎంపీ ఆయా శాఖల అధికారులతో మాట్లాడి పనులలో వేగం పెంచేలా చూడాలని సూచించారు.

- మెహిదీపట్నం

పీఎం విశ్వకర్మ శిక్షణను పూర్తి చేసుకున్న వారికి నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్, రెడ్‌హిల్స్‌లో ఎంఐఎం ననాయకుడు ఆరిఫ్‌రిజ్వాన్‌తో కలిసి సర్టిఫికెట్లు అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ..మహిళలు స్వశక్తితో ముందుకు సాగాలని సూచించారు.

- మెహిదీపట్నం

డీసీ పర్యటన

వర్షం కారణంగా ప్రధాన రోడ్లపై ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని సర్కిల్ –13 డిప్యూటీ కమిషనర్ శశిరేఖ అన్నారు. మంగళవారం టోలిచౌకిలో డీసీ పర్యటించి నీరు సక్రమంగా పోయేలా మ్యాన్ హోల్స్ వద్ద చర్యలు చేపట్టారు. వర్షం నీరు రోడ్లపై నిల్వ ఉండకుండా సంబంధిత ఎమర్జన్సీ బృందాలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

- మెహిదీపట్నం

యువకుడు మృతి

కాచిగూడ, జూలై 16: రైల్లో ఓ యువకుడు మృతి చెందాడు. హెడ్‌కానిస్టేబుల్ సమ్మయ్య తెలిపిన వివరాల ప్రకారం.. గ్వాలియర్‌కు చెందిన రాజ్‌కుమార్(21) మేస్త్రీ. గ్వాలియర్ నుంచి యశ్వంత్‌పూర్‌కు ఏపీ సంపర్క్‌క్రాంతి రైల్లోని ఎస్–3 బోగిలో వెళ్తుండగా విరేచనాలు అయి, గుండెపోటు వచ్చి మృతి చెందాడు. మంగళవారం కాచిగూడ రైల్వేస్టేషన్‌లో ఆగిఉన్న రైల్లోకి పోలీసులు చేరుకొని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

ఉస్మానియా దంత వైద్యశాలలో ఆధునిక సదుపాయాలు

వివరాలు వెల్లడిస్తున్న ప్రిన్సిపాల్ అరుణ

సుల్తాన్‌బజార్, జూలై 16 : తెలంగాణ రాష్ట్రంలోని ఏకైక ప్రభుత్వ ఉస్మానియా దంత వైద్య కళాశాలలో కార్పొరేట్ దవాఖానలకు దీటుగా పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పి.అరుణ అన్నారు. ఇటీవలె రూ.85 లక్షల వ్యయంతో అత్యాధునికమైన ఎక్స్‌రే యంత్రాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. తాను ఇదే కళాశాలలో బీడీఎస్ వైద్య విద్యార్థినని, దంత వైద్య విద్యార్థుల సమస్యల పరిష్కారంతో పాటు, సిబ్బంది సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రిన్సిపాల్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించి రెండున్నరేండ్లు పూర్తైన సందర్భంగా ఆమె మంగళవారం మీడియాతో ముచ్చటించారు. రోడ్డు ప్రమాదాలు, కాలిన గాయాలు, వృద్ధాప్యం, అధిక రక్తపోటు, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే రోగులకు కృత్రిమ దంతాలు అమర్చే సిరామిక్‌ల్యాబ్ అందుబాటులోకి వచ్చిందన్నారు. టెక్నీషియన్ల కొరత కారణంగా ఆ సర్వీస్‌ను పూర్తిస్థాయిలో వినియోగించుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రతి రోజూ 600 మంది ఔట్ పేషెంట్లు ..

ప్రతి రోజూ 600 మంది ఔట్ పేషెంట్లు వస్తుంటారని, స్థలాభావం వల్ల ఓపీ, ఫార్మసీ విభాగాలను సమీప కేంద్రాలకు తరలించామని తెలిపారు. దవాఖాన నిర్మించినప్పుడు ఏర్పాటు చేసిన రెండు లిఫ్టులు మరమ్మతుల కారణంగా వినియోగించలేకపోతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తాను వైద్యులు, సిబ్బంది హాజరును బయోమెట్రిక్ పద్ధతిలో అనుసరిస్తున్నందున కొందరు తనపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని, వాటిని ఖండిస్తున్నట్లు వెల్లడించారు.

అమ్మ మాట- అంగన్‌వాడి బాట

మెహిదీపట్నం : నాంపల్లి నియోజకవర్గం మల్లేపల్లి అంగన్‌వాడి కేంద్రంలో అమ్మమాట – అంగన్‌వాడి బాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రీ స్కూల్స్ ప్రారంభించిన కారణంగా చిన్నారులకు అంగన్‌వాడిలలో చేర్పించడానికి ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని మల్లేపల్లి సెక్టార్ సూపర్‌వైజర్ రమ్య అన్నారు. కార్యక్రమంలో సంఘ సేవకుడు రాజేశ్వర్, టీచర్లు ప్రీతి, ప్రతిభ, విజయ, సులోచన, మంజుల పాల్గొన్నారు.

కార్వాన్ : గర్భిణులు, పాలిచ్చే తల్లులు పౌష్టికాహారం తీసకోవడం ద్వారా పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని ఎన్‌జీఓ సంస్థ ప్రతినిధి భవాని అన్నారు. ' అమ్మమాట– అంగన్‌వాడి బాట ' లో భాగంగా మంగళవారం సాయినగర్–1,2 లతో అంగన్‌వాడి టీచర్లు, ఎన్‌జీఓ సంస్థ ప్రతినిధులు పౌష్టికాహారం, పిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించి పిల్లలకు అన్నప్రాసన చేశారు. అనంతరం బస్తీలలో మహిళలకు అవగాహన కల్పించారు. జాహ్నవి, భాగ్య, జయలత, అరుణ, కవిత పాల్గొన్నారు.

అబిడ్స్ : సుభాన్‌పురా, దర్గాషా ఖామోస్, సేవక్‌నగర్, ఎస్‌డీ నగర్ బస్తీలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న అంగన్‌వాడి టీచర్లు, మహిళలు

చిన్నారులకు అన్న ప్రాసన చేస్తున్న అంగన్‌వాడి ఉపాధ్యాయురాలు జయలత

దోమల నివారణపై అవగాహన

పోలీసులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా మలేరియా అధికారి డా.నిరంజన్

అంబర్‌పేట, జూలై 16 : అంబర్‌పేటలోని పోలీసు శిక్షణ కేంద్రంలో పోలీసులకు దోమల నివారణపై మంగళవారం అవగాహన కల్పించారు. జిల్లా మలేరియా అధికారి డాక్టర్ నిరంజన్ వానాకాలంలో వచ్చే దోమకాటుకు మలేరియా, డెంగీ, చికన్‌గున్యా తదితర ప్రాణాంతక వ్యాధుల తీవ్రత, దోమలు పుట్టకుండా, కుట్టకుండా తీసుకోవాల్సిన నివారణ చర్యలను వివరించారు. పీటీసీ వైస్ ప్రిన్సిపాల్ పిచ్చయ్య, డీఎస్పీలు మోహన్, విజయ్‌కుమార్ లు తమవంతు తోడ్పాటునందించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు కె.ఎస్. శ్రీనివాస్, వై.కృష్ణయ్య, ఎ.వి. ప్రవీణ్‌కుమార్, జీహెచ్ఎంసీ సూపర్‌వైజర్ రాఘవేందర్, ఆశ సిబ్బంది పాల్గొన్నారు

ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించాలి

డీసీ మారుతీ దివాకర్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న నల్లకుంట సిటిజన్ అసోసియేషన్ ప్రతినిధులు

అంబర్‌పేట : నల్లకుంట డివిజన్ ఓల్డ్ రామాలయం స్ట్రీట్ నం. 15 లైన్ వద్ద నాలాలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని నల్లకుంట సిటిజన్ అసోసియేషన్ ప్రతినిధులు మంగళవారం అంబర్‌పేట సర్కిల్ డీసీ మారుతీ దివాకర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఎన్సీఏ ప్రధాన కార్యదర్శి మోహన్‌నాయుడు, ఉపాధ్యక్షుడు భవానీశంకర్, నాయకులు శ్రీనివాసరావు, వీరయ్య, రమేశ్ మాట్లాడుతూ.. వరద నీటికి పాత రామాలయం ప్రాంతంలోని ఇండ్లు నీటితో మునిగిపోతున్నాయన్నారు. పూడికతీత చేపట్టాలని చెప్పారు. స్పందించిన డీసీ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

వివిధ కోర్సుల పరీక్షా తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, జూలై 16: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఫార్మసీ (పీసీఐ) ఏడో సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలను ఈ నెల 23 నుంచి, బీఈడీ నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షలను వచ్చే నెల 13 నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www. osmania.ac.in లో చూసుకోవచ్చని సూచించారు.

రీవాల్యూయేషన్ ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా రీవాల్యూయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఈడీ, బీపీఈడీ, డీపీఈడీ మొదటి, మూడో సెమిస్టర్ పరీక్షల రీవాల్యూయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www. osm ania.ac.in లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

PUBLIC NOTICE

My client Rampally Naresh Goud, S/o. Rampally Upender is the absolute owner and peace full possession of below mentioned Schedule Property acquired vide will Deed Dated 01/03/2012. My client is intended to Gift the Schedule property to his Wife Madhunala Renuka, W/o. Naresh Goud. If anybody has any objection, title, interest whatsoever shall approach below mentioned address with relevant proof of their claim within 15 days from the Date of Publication. Thereafter my client shall proceed with execution of the Gift Deed after the stipulated time any claims whatsoever thereafter shall not be considered.

SCHEDULE OF PROPERTY

All that Residential Flat No. 301, bearing Separate No. 1-2-412/301 (PTIN NO. 1090118310) on Second Floor of Multistoried Complex known as "EXCEL TULIPS" with super builtup area of 2000 Square Feet (including Common area and one Car Parking in the Cellar Floor) together with undivided share of land 77. Sq.yds. or 64.37. Sq.mts. (out of total 923.77 Sq.yds.) in the premises bearing Muncipal No. 1-2-412/18, situated at Gagan Mahal Colony, Domalguda, Hyderabad-500 029, Telengana and bounded by North: Stairs, Lobby & Lift, South: Open to Sky, East: Road, West: Open to Sky.

K.V. AJITH KUMAR, Advocate
Mobile No. 9849121528, 9493582266.